క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలంలోని సహిత విద్యవనరుల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈవోలు సాంబశివరావు, రవిచంద్రలు పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసి మాట్లాడుతూ డిజిటల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమగ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా సహిత విద్యావిభాగం ద్వారా ట్యాబ్‌లను పంపిణీ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు రంగారావు, కేంద్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ములకలూరులో ఉచిత ఆయుష్ వైద్యశిబిరం

వినుకొండ(నూజెండ్ల): ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలంలోని ములకలూరు గ్రామంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చలికాలంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, నిత్యం పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

28 అంశాలకు ఏకగ్రీవ తీర్మానం

ముగిసిన వినుకొండ మున్సిపల్ సమావేశం



షేక్ దస్తగిరి

వినుకొండ(నూజెండ్ల): స్థానిక పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో కమిషనర్ వెంకయ్య అజెండాలోని 28 అంశాలను కౌన్సిల్ సభ్యులకు తెలియజేశారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రెయినేజీల నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటు, మంచినీటి పైపు లైన్‌ల ఏర్పాటు, షాదీఖానా మరమ్మతులు, మున్సిపల్ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపుల వేలం పాట, విద్యుత్ సమస్యల తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే కౌన్సిల్ సభ్యులు వార్డు ల్లోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

మతిస్థిమితం కోల్పోయి.. మృత్యువుకు దగ్గరై...



నరసరావుపేట టౌన్: అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ కుమార్ బుధ వారం తెలిపారు. గుంటూరు కేవీపీ కాలనీకి చెందిన షేక్ నన్నేసా(40) మతిస్థిమితం కోల్పోయి అనారోగ్యానికి గురయ్యాడు. అతన్ని బంధువులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మంగళవారం వైద్యశాల నుంచి వెళ్లిపోయిన నన్నేసా బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో మృతి చెంది పడిఉన్నాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోండి

జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పిల్లి యజ్ఞ నారాయణ

యడ్లపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న గోరుముద్ద పథకాన్ని విధిగా సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పిల్లి యజ్ఞనారాయణ చెప్పారు. 38వ జాతీయ హక్కుల దినో త్సవం సందర్భంగా యడ్లపాడు జెడ్పీ హైస్కూల్లో బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని వారు పరిశీలించారు. అనంతరం ఏంజెల్ ఫ్రెండ్ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో వినియోగదారుల రక్షణ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం రేషన్‌లో అధిక ధరలకు కొనుగోలు చేసిన పోర్టిఫైడ్ బియ్యాన్ని కలిపి పంపిణీ చేస్తుందన్నారు. ఎన్నో ప్రోటీన్లు, విటమిన్లు కలిగిన వీటిని దళారులకు వాటిని విక్రయించకుండా తప్పక లబ్ధిదారులంతా వినియోగించుకోవాలన్నారు. దుకాణాల్లో ఏ వస్తువు కొన్నా వాటి నాణ్యతా, తయారీ తేదీ తదితర అంశాలను పరిశీలించి విధిగా బిల్లు తీసుకోవల్సిన బాధ్యత కొనుగోలుదారుడిదే అన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట మండల విజిలెన్స్ సభ్యుడు షేక్ షాముల్లా, సీఆర్పీ ఫోరం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మురికిపూడి ప్రసాద్, కార్యదర్శి రవి నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి విక్రం, స్కూల్ హెచ్ఎం విజయభారతి పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు ముఖ్యమంత్రి జగనన్న

- ఎవరు మేలు చేశారో? ఎవరు మాట తప్పారో తేల్చుకోండి
- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



సంతగుడిపాడు సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రొంపిచర్ల: రాష్ట్రంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సంతగుడిపాడు గ్రామానికి రూ.30 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సచివాలయంలో అభివృద్ధి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. లబ్ధిదారులకు రూ.25 కోట్ల రూపాయలు డైరెక్ట్‌గా వారి బ్యాంక్ ఎకౌంట్‌లకు చేరగా, పరోక్షంగా రూ.5 కోట్ల రూపాయలు అందాయన్నారు. ఎవరు మేలు చేశారు.. ఎవరు మాట తప్పారు. ఎవరు ఇచ్చిన హామీలను నెరవేర్చారు. ఎవరు మాట తప్పారో తెలుసుకోవాలన్నారు. విశ్వసనీయతతో ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉయ్యాల సీతమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల రామకృష్ణ, మాజీ సర్పంచ్ పల్లకి అంజనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, కాటా రామిరెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, గూండాల వెంకటేష్, శేషిరెడ్డి పాల్గొన్నారు.

కారుమంచిలో

శావల్యాపురం: మండలంలోని కారుమంచి గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలతో గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, సర్పంచ్ మల్లాపరపు విశ్రాంతం, ఎంపీటీసీ బాబురావు, కారుమంచి సొసైటీ అధ్యక్షులు బొల్లా వెంకట సాంబశివరావు, మండల సచివాలయాల కన్వీనర్ పోట్ల హనుమంతరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఈడపలపాటి హనుమంతరావు, కొణంగి వీరాస్వామి, బొల్లా పేరయ్య, తేలంప్రోలు శేషారావు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉన్నవలో..

యడ్లపాడు: పేదల ఆర్థిక అభ్యున్నతి కోసం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలను..ఆర్థిక సహకారాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్ చెప్పారు. మండలంలోని ఉన్నవ గ్రామ సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం బుధవారం జరిగింది. జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు అధ్యక్షతన తొలుత ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును, తదుపరి తహసీల్దార్ కూడలిలో వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన 'మా నమ్మకం నువ్వే జగన్' సభకు శంకర్‌తో పాటు జెడ్పీటీసీ ముక్తావాసు, సొసైటీ చైర్మన్ ఓరుగంటి పూర్ణయ్య, సర్పంచ్ దంటూ సరళ, ఎంపీటీసీలు గుత్తి రమాదేవి, యడ్లపల్లి సత్యవతి హాజరై మాట్లాడారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సహకారంతో ఉన్నవ సచివాలయం పరిధిలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.31,55,82,423 కోట్ల లబ్ధి రెండు గ్రామాల ప్రజలకు చేకూరిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సామినేని రాఘవయ్య, శ్రీనివాస్, యలగాల సాయిబాబు, గుంటూరు కోటేశ్వరరావు, వలేటి ఉదయ్‌కిరణ్ పంచాయతీ కార్యదర్శి శీలం జయబాబు పాల్గొన్నారు.



బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఇర్లపాడులో..

నాదెండ్ల: ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. ఇర్లపాడు గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.32,21,32,579లు నిధులు ఖర్చు చేసినట్లు పైలాన్ ఆవిష్కరించారు. సర్పంచ్ మంగు రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెదఅంజయ్య, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షుడు కురుకుంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, జగనన్న సురక్ష కన్వీనర్ అల్లడి రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ బాషా, యువజన విభా గం అధ్యక్షుడు జోజిబాబు, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు గద్దె ఆంజనేయులు, నాయకులు ఉపేంద్ర, సింగారెడ్డి కోటిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ మూసా, పెరుమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, ఎంఈవో ఆంజనేయులు, సచివాలయ కన్వీనర్ కృష్ణమనాయుడు, పంచాయతీ కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

పదో వార్డు సచివాలయంలో..

నరసరావుపేట: పట్టణంలోని పదోవార్డు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గత నాలుగున్నరేళ్ల కాలంలో వార్డులోని లబ్ధిదారులకు వివిధ పథకాల కింద చేకూరిన లబ్ధి, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన బోర్డును ఆ వార్డు మాజీ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోయినరామకృష్ణంరాజు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పిట్టంబండలో....

వినుకొండ(నూజెండ్ల) : ఎంపీపీ జయశ్రీ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వినుకొండ రూరల్ మండలంలోని పిట్టంబండ గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ అభివృద్ధి గురించి వివరించే వివరాల బోర్డును, బ్రోచర్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు చెన్నయ్య, జడ్పీటీసీ విజయలక్ష్మి రాజా, సొసైటీ చైర్మన్ అనుమోలు నాసరరెడ్డి, రొడ్డా పుల్లారెడ్డి, నక్కా వెంకటేశ్వరరెడ్డి, ఒంటేరు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఉన్నవలో సంక్షేమ బోర్డు ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

వేర్వేరు గ్రామాల్లో..

చిలకలూరిపేట: ప్రజా సంక్షేమమే పరమావధిగా పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు చెప్పారు. పట్టణంలోని పురుషోత్తమపట్నం-1,2, పసుమర్రు-2, మండలంలోని గొట్టిపాడు గ్రామ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. పట్టణ పరిధిలోని పురుషోత్తమపట్నం-1 సచివాలయ పరిధిలో రూ. 19.92 కోట్లు, పురుషోత్తమపట్నం-2 సచివాలయ పరిధిలో రూ. 16.98 కోట్లు, పసుమర్రు-2 సచివాలయ పరిధిలో రూ. 18.26 కోట్లు, మండలంలోని గొట్టిపాడు సచివాలయ పరిధిలో రూ. 16.62 కోట్లు ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిచేకూరిందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు విడదల గోపీనాథ్, పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, షేక్ గాలిబ్‌షా, సయ్యద్ సిరాజ్, కౌన్సిలర్లు వడితే కోట్యానాయక్, బేరింగ్ మౌలాలి, షేక్ మస్తాన్‌వలి, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, ఎంపీపీ దేవినేని శంకరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కోడె సుధారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యాములయ్య పాల్గొన్నారు.

నాయుడుపాలెంలో...

బొల్లాపల్లి: మండలంలోని నాయుడుపాలెం సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్‌కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ ఈ సచివాలయం పరిధిలో రూ.14.58 కోట్ల మేర సంక్షేమాభివృద్ధి జరిగిందని, 825 మంది లబ్ధిపొందారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమం అభివృద్ధి పథకాలు దరిచేరాయని తెలిపారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిపొందిన వివరాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తిప్పిశెట్టి వెంకట రమణ, బి.రాంబాబు నాయక్, జి.చిన్న వెంకయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్‌కె జిలానీ బాషా, మండల సచివాలయ కన్వీనర్ పి.అవినాష్ రెడ్డి, పార్టీ నాయకులు టి. కోటేశ్వరరావు, పి.కోటేశ్వరరావు, ఆర్.బుస్సానాయక్, పి.కొండయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.



పిట్టంబండలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ఇర్లపాడులో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాణి, జెడ్పీటీసీ మస్తాన్‌రావు, నాయకులు



సచివాలయంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరించిన మాజీ కౌన్సిలర్ రమణారెడ్డి

నేడు కర్లకుంటలో గడప గడపకు మన ప్రభుత్వం

రొంపిచర్ల: మండలంలోని కర్లకుంట గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు తెలియజేయటంతో పాటు అర్హులైన వారికి పథకాలు అందే విధంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ డైరెక్టర్‌లు, చైర్మన్‌లు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

రీసర్వే పనుల్లో వ్యత్యాసాలుంటే అర్జీలు అందించాలి

నాదెండ్ల: భూముల రీసర్వే పనుల్లో వ్యత్యాసాలుంటే రైతులు అర్జీలు అందించాలని తహసీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు చెప్పారు. సాతులూరులో బుధవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై గ్రామ సభ నిర్వహించారు. గత కొద్దిరోజులుగా గ్రామంలో రీసర్వే పనులు జరుగుతున్నాయి. గ్రామ పరిధిలో 5352 యకరాల భూమికి గాను 2600 మంది రైతులు ఉన్నారు. వీరికి ఇప్పటికే రీసర్వే పనులు మొదటి దశ పూర్తయి, గ్రామ సభల ద్వారా రైతులకు 9(2) నోటీసులు పంపిణీ చేశారు. ముందుగా రీసర్వేలో ఎంత భూమి ఉంది వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు. రైతులు వాటిని సరిచూసుకుని విస్తీర్ణంలో వ్యత్యాసాలుంటే అర్జీల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ అనురాధ, మండల సర్వేయర్ అబ్బూరి శ్రీనివాసరావు, ఆర్ఐ షేక్ రమీజా, వీఆర్వోలు మురళీకృష్ణ, అంజలి, చందవరం, గొరిజవోలు, కనపర్రు, సంకురాత్రిపాడు వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆడుదాం-ఆంధ్రా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి


శావల్యాపురం: ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమం అన్నీ గ్రామ సచివాలయాల పరిధిలో వలంటీర్లు సచివాలయ ఉద్యోగులు సంయుక్తంగా రిజిస్ట్రేషన్లు ప్రక్రియ వేగవంతం చేయాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, క్రికెట్ ఐదు రకాల క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. మండలంలోని 11 గ్రామ సచివాలయాలు ఉండగా ఒక్కో సచివాలయం పరిధిలో 288 మంది క్రీడాకారులను తగ్గకుండా వలంటీర్లు మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. డిసెంబరు 15 నుంచి 20 వరకు సచివాలయ స్థాయిలో క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. అలాగే డిసెంబరు 21 నుంచి జనవరి 4 వరకు మండలస్థాయి జరుగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకులను క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి పోటీలు దోహదపడతాయన్నారు.

తూబాడులో ముగిసిన కళాపకర్షణ పనులు

నాదెండ్ల: మండలంలోని తూబాడు గ్రామంలో కొలువైయున్న శ్రీ భూ నీళా సమేత శ్రీ చెన్నకేశవ స్వామి, ఆంజనేయస్వామి దేవస్థానాల కళాపకర్షణ పనులు బుధవారంతో ముగిశాయి. 250 ఏళ్ల నాటి ఈ దేవాలయం శిథిలావస్థకు చేరటంతో ప్రభుత్వం దేవాదాయ శాఖ నుంచి రూ.1 కోటి నిధులను మంత్రి విడదల రజిని విడుదల చేయించారు. దీంతో జీర్ణోద్ధరణ పనులు సోమవారం నుండి మూడు రోజుల పాటూ జరిగాయి. చివరిరోజు ఉత్సవ విగ్రహాలను బాలాలయం నందు దారుబింద స్థాపన ప్రతిష్ఠ నిర్వహించారు. పత్తిపాడుకు చెందిన బృందావనం ఆదిత్యా నరసింహాచార్యుల ఆధ్వర్యంలో శాంతి హోమాలు నిర్వహించారు. కార్యక్రమాలను దేవదాయ శాఖ ఈవో తులసీదాస్, కమిటీ సభ్యులు మాగుంట రఘురాం, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

చట్టాలపై అవగాహనతో హక్కుల పరిరక్షణ

చిలకలూరిపేట: చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమౌతుందని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బొద్దుపాటి దాసు చెప్పారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ హాలులో మానవహక్కులపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులకు అనేక హక్కులు కల్పించిందని తెలిపారు. ఆయా హక్కులపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. చైతన్యవంతమైన సమాజంతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమౌతుందన్నారు. తరుచూ పౌరుల హక్కులకు భంగం కలుగుతున్నదని, వీటిని సంఘటితంగా ప్రశ్నించాలని కోరారు. చట్టాలపై అవగాహన లేకపోవడంతో అనేక విధాలుగా పౌరులు నష్టపోవడంతో పాటు వంచనకు గురికావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన బాలల హక్కులు, మహిళా చట్టాలు, వినియోగదారుల చట్టం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు అడపా అశోక్, వైఎస్సార్ సీపీ నాయకులు గుంజి వీరాంజనేయులు, నాయుడు వాసు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం.రాధాకృష్ణ, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బొద్దుపాటి దాసు

నిరుపేదలకు నేడు భూ పంపిణీ

బొల్లాపల్లి : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భూమి లేని నిరుపేదలకు భూపంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తహసీల్దార్ ఎస్. దుర్గేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గంలోని బొల్లాపల్లితో పాటు నూజెండ్ల, వినుకొండ మండలాల్లో భూమిలేని నిరుపేదలకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా నేడు భూమి పంపిణీ కార్యక్రమం జరగనుంది. మండలంలోని అయ్యన్నపాలెం రెవెన్యూలో 186మంది లబ్ధిదారులకు 445.19 ఎకరాలు పంపిణీకి సిద్ధమైనట్లు తెలిపారు. పల్నాడు జిల్లాలోనే మండలంలో అత్యధికంగా భూ పంపిణీలో మొదటి స్థానంలో ఉందన్నారు. అసైన్డ్ భూమిని లబ్ధిదారులకు పట్టాతో పాటు పూర్తి హక్కులతో పంపిణీ ఉంటుందన్నారు. సర్వీస్ ఈనాం భూములను సాగుకు నిరుపేద రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బొల్లాపల్లి, కనుమలచెరువు, వడ్డెంగుంట, రేమిడిచర్ల, పేరూరుపాడు తదితర గ్రామాల్లో సర్వీస్ ఈనాం భూములను పేదలకు భూమి పంపిణీ సిద్ధం చేశామని తెలిపారు. వీటితో పాటు 1994-96 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను ఆయా సాగుదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. చక్రాయపాలెం, పాపాయపాలెం, వీరప్పకుంట తండాల్లో 20 ఏళ్ల క్రితం నుంచి సాగు చేసుకుంటున్న సాగుదారులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన జీవో ద్వారా భూములు పేద లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ వివరించారు.

ఉత్తమ ఎన్‌సీసీ అధికారిగా మేజర్ అంజిరెడ్డి

నరసరావుపేట ఈస్ట్: శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ వై.అంజిరెడ్డి ఉత్తమ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎన్‌సీసీడే సందర్భంగా 23 ఆంధ్రా బెటాలియన్ పరిధిలో ఎన్‌సీసీ ఆఫీసర్‌గా మేజర్ అంజిరెడ్డి అందించిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. చీరాల ఎన్‌సీసీ బెటాలియన్‌లో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో గుంటూరు గ్రూప్ కమాండర్ సుబేదార్ మేజర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా మేజర్ అంజిరెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎన్‌సీసీ ఆఫీసర్‌గా మేజర్ అంజిరెడ్డి తన క్యాడెట్స్‌కు అత్యుత్తమ శిక్షణ ఇచ్చారు. కళాశాలలో ఎన్‌సీసీలో చేరి మేజర్ అంజిరెడ్డి వద్ద శిక్షణ పొందిన ఎంతో మంది క్యాడెట్స్ ఆర్మీ, పోలీస్, ఇతర యూనిఫాం సర్వీసుల్లో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలలో ఉన్నారు. ఉత్తమ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న మేజర్ అంజిరెడ్డిని కళాశాల కార్యదర్శి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ సి.హెచ్.వి. నాగిరెడ్డి, చీరాల బెటాలియన్ మేజర్ సుబేదార్ సుదేష్ కుమార్, కల్నల్ సునీల్ గౌతమ్, అధ్యాపకులు అభినందించారు.



కమాండర్ ఎస్ఎం చంద్రశేఖర్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న మేజర్ అంజిరెడ్డి

చిల్లర రాజకీయాల్లో 'జీవి'ంచడం మానుకో!

- తహసీల్దార్‌పై దుర్భాషలా?
- బోగస్ ఓట్ల చరిత్ర మీ పార్టీదే
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొనలేక మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేస్తున్న చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పదేళ్లు శాసనసభ్యులుగా ఉన్న జీవీ ఆంజనేయులు శావల్యాపురం తహసీల్దార్‌పై ఓట్ల విషయంలో దుర్భాషలాడటాన్ని ఖండించారు. ఓట్లు తొలగిస్తున్నారనే నెపంతో తహసీల్దార్‌పై దుర్భాషలాడి మానసికంగా భయభ్రాంతులకు గురి చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. వైఎస్సార్ సీపీ ఓట్లను షిఫ్టింగ్ పేరుతో టీడీపీ వారే దొంగ సంతకాలు చేసి వందలాది ఓట్లను తీసేందుకు కుట్ర చేశారన్నారు. కారుమంచి గ్రామంలోని తమ పార్టీ నాయకులు బొల్లా శివ, హనుమంతరావు పేర్లతో ఓటు మార్పు కోసం దరఖాస్తులు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గతంలో 15 వేల బోగస్ ఓట్లు చేర్పించింది మీరు కాదా అని ప్రశ్నించారు. దమ్ము, ధైర్యం ఉంటే నిజాయితీగా ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని, ప్రభుత్వాధికారులపై దౌర్జన్యం చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.

నూజెండ్ల మండలం గుర్వనాయుడు పాలెం, టి.అన్నారం, ముతరాసుపాలెం, కమ్మవారిపాలెం గ్రామాల్లో ఉన్న ఓట్ల కంటే రెట్టింపు ఓట్లు నమోదు చేసుకొని రిగ్గింగ్‌కు పాల్పడింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీలో నిజాయితీ ఉంటే ఆయా గ్రామాల ఓట్లపై చర్చకు రావాలన్నారు. దొంగ ఓట్లతో గెలవాల్సిన అవసరం మాకు లేదని, నిజాయితీగా ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తామన్నారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం టీడీపీ వారికే చెల్లుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు కనుసన్నల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే పేరుతో మరలా ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. ఇటీవల కాలంలో టీడీపీ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమాచారం వారికి ఇవ్వొద్దని సూచించారు. దమ్ముంటే తనపై పోటీ చేసి ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. ముస్లిం మైనార్టీ తహసీల్దార్‌పై దౌర్జన్యం చేసి దుర్భాషలాడిన జీవీ బేషరుతుగా అధికారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్‌లు చుండూరి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పీఎస్ ఖాన్, జెడ్పీ కోఆప్షన్ మెంబరు గుండాల స్వెనోమ్, వార్డు కౌన్సిలర్ కాంట్రాక్ట గౌస్‌బాషా, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

త్రికోటేశ్వరుడి సేవలో మంత్రి విశ్వరూప్ దంపతులు



నరసరావుపేట రూరల్: కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి వారిని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపె విశ్వరూప్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి విశ్వరూప్ దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ నాగిరెడ్డి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చిలకలూరిపేట: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు హాజరుకావాలని కోరారు.